కోరుట్ల బల్దియాకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

- టీజీ పీసీబీ గ్రీన్ చాంపియన్ అవార్డుకు ఎంపిక
- పొడి వనరుల సేకరణ కేంద్రం నిర్వహణ పనితీరుకు దక్కిన గౌరవం

కోరుట్లలోని పొడి వనరుల సేకరణ కేంద్రం

కోరుట్ల, జూన్ 4: పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా కోరుట్ల పురపాలక సంఘం చేపట్టిన పొడి వనరుల సేకరణ కేంద్రం నిర్వహణలో సత్ఫలితాలు సాధించింది. పొడి వనరుల కేంద్రం పనితీరుకు నిదర్శనంగా కోరుట్ల బల్దియాకు 'టీజీ పీసీబీ గ్రీన్ చాంపియన్' అవార్డు వరించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిర్వహించిన సర్వేలో పర్యావరణానికి హాని కలుగకుండా ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి మున్సిపల్ ఆటోల ద్వారా సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేసి రీసైక్లింగ్ చేస్తున్న కృషికి గానూ ప్రభుత్వం బల్దియాను అవార్డుకు ఎంపిక చేసింది.

చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి

స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్టణాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దే సంకల్పంతో రోజా మహిళా సంఘం ఆధ్వర్యంలో భీమునిదుబ్బ కాలనీలో ఏర్పాటు చేసిన పొడి వనరుల సేకరణ కేంద్రం మహిళలు, పారిశుధ్య కార్మికులకు అదనపు ఆదాయాన్ని సమకూర్చే వనరుగా మారింది. పట్టణ సుందరీకరణ, చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ చేస్తున్న కృషికి ఆదర్శంగా నిలిచింది. పొడి చెత్త సేకరణ కోసం మున్సిపల్ శాఖ మెప్మా ఆధ్వర్యంలో స్థానిక రోజా మహిళా పొదుపు సంఘానికి నిర్వహణ బాధ్యతలను అప్పగించింది. సంఘంలోని సభ్యురాళ్లు పెట్టుబడి పెట్టి పొడి చెత్తను కొనుగోలు చేస్తారు. పట్టణంలోని మున్సిపల్ శాఖకు చెందిన భవనంలో ఏర్పాటు చేసిన పొడి చెత్త వనరుల కేంద్రానికి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు వాహనాల ద్వారా ఇంటింటా సేకరించిన పొడి చెత్తను మాత్రమే వేరు చేసి కేంద్రానికి తీసుకువస్తారు. వీటిలో ప్లాస్టిక్ వ్యర్థాలు, బీరు బాటిళ్లు, ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, పేపర్ అట్టలు కేంద్రంలో నియమించిన ఇద్దరు కార్మికుల ద్వారా వేర్వేరుగా సేకరించి కిలోల చొప్పున కొనుగోలు చేస్తారు. డంప్ యార్డుకు తడి చెత్తను మాత్రమే తరలించడంతో అవి సులువుగా మట్టిలో కలిసిపోయే అవకాశం ఉంటుంది. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చి వేసినప్పుడు వచ్చే వాయు కాలుష్యం తగ్గుతుంది.

రోజుకు రూ. 500 వరకు ఆదాయం

మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది వాహనాల్లో ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తారు. ట్రాక్టర్ ట్రాలీకి నాలుగు వైపులా ఏర్పాటు చేసిన సంచుల్లో పొడి వ్యర్థాలు (ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, గాజు సీసాలు) సేకరిస్తారు. వీటిని చెత్త సేకరణ వనరుల కేంద్రానికి తీసుకెళ్లి విక్రయిస్తారు. పట్టణంలోని 33 వార్డుల్లో ఉదయం, సాయంత్రం వరకు మున్సిపల్‌కు చెందిన 40 ట్రాక్టర్ల ద్వారా నిత్యం వచ్చే పొడి వ్యర్థాల ద్వారా ఒక్కో కార్మికుడు సుమారు రూ. 200 నుంచి రూ. 500 వరకు అదనపు ఆదాయాన్ని పొందుతున్నాడు. అలాగే, పట్టణంలోని యాచకులు, నిరాశ్రయులు కూడా సేకరించిన పొడి వస్తువులను తీసుకువచ్చి విక్రయించి ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుత ధరల ప్రకారం కిలోకు ప్లాస్టిక్ రూ. 20, ఇనుప చువ్వలు రూ.30, న్యూస్ పేపర్, అట్టలు రూ.12, గాజు సీసాలు రూ. 2, బీరు సీసాలు రూ.1.50, ఇలా ఇతర సామగ్రిని కార్మికులకు విక్రయించే అవకాశం కల్పించారు. పొడి వనరుల కేంద్రం ద్వారా సేకరించిన పాత సామగ్రిని 20-25 రోజుల కోసారి నిజామాబాద్‌కు తరలించి విక్రయిస్తున్నారు. పొడి వనరుల కేంద్రం నిర్వహించే మున్సిపల్ భవనానికి నెలకు రూ. 5 వేల అద్దె చెల్లించడంతో మున్సిపల్‌కు ఆదాయం కూడా వస్తున్నది.

సేకరించిన పేపర్ అట్టలను విక్రయించేందుకు వాహనంలో లోడ్ చేస్తున్న కార్మికులు

ప్రజల సహకారంతోనే అవార్డు వచ్చింది

ప్రజల సహకారంతోనే బల్దియాకు టీజీ పీసీబీ గ్రీన్ చాంపియన్ అవార్డు వచ్చింది. మున్సిపల్ ఆటోల ద్వారా సేకరించిన చెత్తను వివిధ రకాలుగా వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపించడంలో మున్సిపాలిటీ ముందువరుసలో నిలిచింది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో అధికారులు సర్వే నిర్వహించి కోరుట్ల బల్దియాను ఎంపిక చేయడం సంతోషంగా ఉంది. హైదరాబాద్‌లో బుధవారం ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేస్తారు. అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

-బట్టు తిరుపతి, మున్సిపల్ కమిషనర్, కోరుట్ల

వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

జగిత్యాల: ఆశ వర్కర్లతో మాట్లాడుతున్న జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

జగిత్యాల, జూన్ 4: అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. జిల్లాలోని తిప్పన్నపేట ఆరోగ్యమందిర్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఆరోగ్యమందిర్‌లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లను ఆడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి మాట్లాడుతూ, వానకాలం ప్రారంభమవుతున్నందున వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ప్రజలు ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ వర్కర్లు స్వాతి, పడాల మమత, లావణ్య, ఆశ కార్యకర్తలు రజిత, భార్గవి, నవిత, నవ్య, జమున తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ పీహెచ్‌సీ సందర్శన

సారంగాపూర్, జూన్ 4: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సందర్శించారు. దవాఖానలో రికార్డులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. దవాఖానకు వచ్చిన రోగులను పలుకరించి, ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నీహెచ్‌వో కుడ్దుస్, హెల్త్ సూపర్‌వైజర్లు సులోచన, హేమ, నర్సింగ్ ఆఫీసర్లు దామోదర్, ల్యాబ్ టెక్నీషియన్ జలజ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు

మెట్‌పల్లి/కోరుట్ల/ సారంగాపూర్/ కొడిమ్యాల, జూన్ 4: నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అర్వింద్ విజయం సాధించడంపై మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాలతో పాటు బీర్‌పూర్, కొడిమ్యాల మండలాల్లో బీజేపీ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు డాక్టర్ రఘు, ఆడెపు నర్సయ్య, పాత రమేశ్, గర్షకుర్తి శిల్పరమేశ్, సీపతి రమేశ్, మహేశ్, రాకేశ్, శ్రీనివాస్, నగేశ్, సుభాష్, సుజన్, మహేశ్, శేఖర్, కుమార్, రేకులపల్లి రవీందర్‌రెడ్డి, ఏలేటి నర్సింహారెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బండ నర్సింహారెడ్డి, బండ లింగారెడ్డి, ఇరుమల్ల శ్రీనివాస్, పెద్ది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల, జూన్ 4: జిల్లా కేంద్రంలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుతో పాటు లైన్లకు మరమ్మతులు చేపడుతున్నందున హౌసింగ్‌బోర్డుకాలనీ, శ్రీనగర్‌కాలనీ, వినాయక నగర్, రామాలయం ప్రాంతం, ఎస్పీ ఆఫీస్, అంతర్‌గాం రోడ్డు, మెడికల్ కళాశాల, మాతా శిశు సంరక్షణ కేంద్రం, ఎస్సారెస్పీ చర్చి ప్రాంతానికి బుధవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ ఎండీ రహీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పచ్చదనం, పరిశుభ్రతపై దృష్టిసారించాలి

ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో శంకర్

కథలాపూర్, జూన్ 4: గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీడీవో శంకర్ ఆదేశించారు. కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక స్థలాల్లో మొక్కలు నాటాలన్నారు. వానకాలంలో గ్రామాల్లో మురుగు నీరు నిలిచి ఉండకుండా చూడాలన్నారు. పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీవో ప్రవీణ్, ఏపీవో రాజేందర్, అధికారులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మారుతీనగర్, జూన్ 4: ఇంటర్ పూర్తయిన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించాలని ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు కోరారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న కోర్సులకు దోస్త్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం, సౌకర్యాలు, తదితర అంశాలతో కూడిన కరపత్రాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కళాశాల ఉపన్యాసకులు శ్రీనివాస్, మహేశ్వరీ, ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు కరపత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్

ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అంజన్న ఆలయంలో రద్దీ

మల్యాల, జూన్ 4: కొండగట్టు అంజన్న సన్నిధానంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. దొంగలమర్రి నుంచి కొండగట్టు ఆలయం వరకు మూడు కిలోమీటర్ల మేర భక్తుల వాహనాలతో ట్రాఫిక్ జామ్ కాగా, స్వామి వారి దర్శనానికి సుమారు 2 గంటల సమయం పట్టింది. ఆలయ ఈవో ఆకునూరి చంద్రశేఖర్, ఏఈవో వైరాగ్యం అంజయ్య భక్తుల రద్దీని బట్టి ఆలయ సిబ్బందికి సమాచారం చేరవేయడంతో ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. ప్రధాన ఆలయంలో స్వామివారితో పాటు లక్ష్మీ అమ్మవారు, వేంకటేశ్వరస్వామి, అనుబంధ ఆలయాలైన బేతాళస్వామి, కోదండ రామాలయం, బొజ్జపోతన, మునిగుహలు, కొండల రాయుడి పాదుకలు, తదితర ఆధ్యాత్మిక ప్రదేశాలను భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి సుమారు వివిధ సేవల రూపంలో రూ. 10 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాసశర్మ, చంద్రశేఖర్, ఆలయ ఇన్స్పెక్టర్లు సంపత్, బండ లక్ష్మారెడ్డి, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729-All

CHANGE OF NAME

★ I SUDHEER KUMAR.M s/o: MEKALA ODELU, R/o: H.No. 1-85/1, Potharam Village, Mutharam Manthani mandal, Peddapalli dist, Telangana state, corrected as my father name MEKALA ODELU @ ODELU MEKALA in place of ODELU, for all purpose.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రత్యేక బస్సులు నడపాలని వినతి

డిపో మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెట్‌పల్లి, జూన్ 4: ఈనెల 9న జరిగే గ్రూప్-1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ప్రత్యేక బస్సులు నడిపించాలని బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగం నాయకులు మంగళవారం మెట్‌పల్లి డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాలతో పాటు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి మండలాల నుంచి అభ్యర్థులు గ్రూప్-1 పరీక్షకు హాజరవుతారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో వెళ్లేందుకు విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడిపించాలని విన్నవించగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఆకుల ప్రవీణ్,గుండవేణి ప్రణయ్‌గౌడ్, కొండ్లెపు శ్యాప్రసాద్, మొరపు తేజ, సలీమ్, అభిషేక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలపై తేనెటీగల దాడి

గాయపడిన కూలీని పరామర్శిస్తున్న ఏపీవో సతీశ్

మల్లాపూర్, జూన్ 4: మండల కేంద్రం శివారులోని కోపి గుట్ట ప్రాంతంలో మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు పనులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి. ఈ ఘటనలో గ్రామానికి చెందిన నర్సయ్య, లత, వెంకటి, జలపతి, గంగరాజంకు గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లి చికిత్స అందించారు. చికిత్స పొందుతున్న వారిని ఉపాధి హామీ ఏపీవో సతీశ్ పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చికిత్స ఖర్చులు అందిస్తామని తెలిపారు. ఇక్కడ ఈవో భూమేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్‌కుమార్, తదితరులు ఉన్నారు.

సివిల్ ఇంజినీరింగ్‌తో మంచి భవిష్యత్

హుజూరాబాద్ రూరల్,జూన్ 4: సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉందని, పోటీ ప్రపంచంలో పుష్కలమైన ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ సూచించారు. మంగళవారం మండలంలోని సింగాపూర్ కిట్స్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ చివరి సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శంకర్ మాట్లాడుతూ, ఉద్యోగంలో చేరే సివిల్ ఇంజినీర్లకు కొత్తలో కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తే జీవితంలో స్థిర పడవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థుల ఆట పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య, కళాశాల రిజిస్ట్రార్, హ్యూమానిటీస్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వీ రాజేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఎం అనిల్, డాక్టర్ యోగేష్ పుండలిక్, డాక్టర్ సతీశ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ రావు, అకాడమిక్ ఇన్‌చార్జి డాక్టర్ జీ మల్లయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా జైలు సందర్శించిన ప్రధాన న్యాయమూర్తి

జిల్లా జైలును పరిశీలిస్తున్న ప్రధాన న్యాయమూర్తి

రాంనగర్, జూన్ 4: కరీంనగర్ జిల్లా జైలును మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమా సందర్శించారు. జైలులో ఖైదీల యోగక్షేమాలు, భోజన వసతులు, న్యాయసేవా, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత జైలులో క్యాంటీన్, జైలు హాస్పిటల్, ములాఖత్, ఫోన్ సౌకర్యం, లైబ్రరీ, ఖైదీల టాయిలెట్లు శుభ్రత, వంటశాల, జైలు ఇండస్ట్రీ నిర్వహణపై అధికారులను అభినందించారు. ఖైదీలతో మాట్లాడుతూ, ఎంతో మంది క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు వస్తున్నారని, జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత కొత్త జీవితం ప్రారంభించి సరైన మార్గంలో నడవాలని సూచించారు. మహిళా జైలును కూడా సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మహిళా ఖైదీలతో మాట్లాడారు. వారి కేసు వివరాలు, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. జైలులో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రైవేట్ లాయర్‌ను పెట్టుకునే స్తోమత లేని ఖైదీలకు ప్రభుత్వ లాయర్‌ను నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేశ్, పర్యవేక్షణ అధికారి కే శ్రీనివాసు, వైద్యాధికారి కే వేణుగోపాల్, జైలర్ శ్రీనివాస్, రమేశ్, డిప్యూటీ జైలర్స్ శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సంగీత, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లాయర్ తణుకు మహేశ్, గార్డింగ్ సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ

కలెక్టరేట్, జూన్ 4 : పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, ఇందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలకు కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజవుగా పూర్తయిందని పేర్కొన్నారు. ఎలాంటి అవాంతరాలకు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు ఈ ప్రక్రియలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతో కష్టపడి పని చేసిన పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బందిని అభినందించారు. ఎన్నికల నిర్వహణ కోసం ముందు జాగ్రత్తగా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఓట్ల లెక్కింపును పరిశీలించిన ఆర్‌వో

నగరంలోని ఎస్సారార్ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం చేపట్టిన ఓట్ల లెక్కింపును కరీంనగర్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల లెక్కింపు హాళ్లను ఆమె సందర్శించారు. ఉదయం ఎనిమిది గంటలకే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు ప్రారంభించగా, ఈ ప్రక్రియను ఆర్‌వో ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. అంతకుముందు ఉదయం ఆరు గంటలకే కౌంటింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ చేసి, టేబుళ్లు కేటాయించినట్లు ఆమె తెలిపారు. ఏడు సెగ్మెంట్లకు సంబంధించి లెక్కింపు కేంద్రాల వారీగా సిబ్బందికి విధులు అప్పగించినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లెక్కింపులో ఎలాంటి జాప్యం జరుగకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎనిమిదిన్నర గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభించగా, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అప్రమత్తంగా విధులు నిర్వహించేలా సిబ్బందికి సూచనలు చేశారు. పారదర్శకంగా ఓట్ల లెక్కింపు కొనసాగించాలన్నారు. లెక్కింపు పర్యవేక్షణలో ఆర్‌వోతో పాటు ఎన్నికల సాధారణ పరిశీలకుడు అమిత్ కటారియా, లెక్కింపు పరిశీలకురాలు నజ్మా, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, ఆర్డీవోలు కే మహేశ్వర్, రామ్మూర్తి, రాజేశ్వర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలుకి ఘన నివాళి

జగిత్యాల, జూన్ 4: పట్టణంలో ఎస్సీ బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్యామ్ సుందర్, బుసారపు శ్రీనివాస్ గౌడ్, గాయకుడు అభి, బోనగిరి దేవయ్య, మల్లేశం, శ్రీరాములు గౌడ్, మహేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షం

సారంగాపూర్, జూన్ 4: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఇన్ని రోజులు వేడి, ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలు ఉపశమనం పొందారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

వెల్గటూర్, జూన్ 4: మండలంలోని కప్పరావుపేట పెట్రోల్‌బంక్ మూల మలుపు వద్ద మంగళవారం లారీ ఢీకొని మంచిర్యాల జిల్లా దొనబండకు చెందిన తల్లూరి వెంకట కృష్ణ (28)కు తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్‌లోని దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. వెంకటకృష్ణ తల్లి ప్రమీల ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

గొల్లపల్లి, జూన్ 4: మండల కేంద్రంలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో బోయిన పల్లి మండలం మర్లపేటకు చెందిన నక్కల సాయికుమార్ (27) అక్కడికక్కడే మృతి చెందాడు. సాయికుమార్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 4: పట్టణంలో చోరీలు జరుగుతున్నాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీఐ వేణుగోపాల్, ఎస్ఐ నరేశ్ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. పట్టణ పరిసరాల్లో ఓ వ్యక్తి తిరుగుతూ తాళం వేసిన ఇండ్లను గమనించి చోరీలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సెల్ నంబర్ 8712656505, 8712573707కు సమాచారం ఇవ్వాలని కోరారు.

టిప్పర్, ఎక్స్‌కవేటర్ పట్టివేత

సారంగాపూర్, జూన్ 4: బీర్‌పూర్ మండలం కమ్మునూర్ గ్రామ శివారులోని గోదావరి నది నుంచి టిప్పర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మంగళవారం పట్టుకున్నట్లు ఏఎస్ఐ గజేందర్ తెలిపారు. టిప్పర్‌తో పాటు ఇసుకను నింపేందుకు ఉపయోగించిన ఎక్స్‌కవేటర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలి

గోదూర్‌లో ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

ఇబ్రహీంపట్నం, జూన్ 4: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని అధ్యాపకులు మంగళవారం గోదూర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉంటారని, మెరుగైన విద్యాబోధన చేస్తారని తెలిపారు. అన్ని సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. పిల్లలను కళాశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజత్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువకు మరమ్మతులు

డ్రైనేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ అధికారులు

కోరుట్ల, జూన్ 4: పట్టణంలోని గాంధీరోడ్డులో గల మార్కండేయ ఆలయం ఎదుట మురుగు కాల్వ ధ్వంసమై మురుగు నీరంతా రహదారిపైకి వచ్చింది. దీంతో వ్యాపారులు, కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ అధికారులకు సమాచారం అందించగా, స్పందించిన ఏఈ లక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ వచ్చి డ్రైనేజీని పరిశీలించి సమస్య పరిష్కారానికి గంటలోపే చొరవ చూపారు. మురుగు కాలువపై నిర్మించిన కల్వర్టుకు మరమ్మతులు చేపట్టి నీళ్లు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. అధికారుల